క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల: జిల్లాలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్(ఏఈఈ) అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కలెక్టరేట్‌లో గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు సమరసేన్, ఏఈఈ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లం సాగర్, కోశాధికారి సీహెచ్ విశ్వన్, ఉపాధ్యక్షుడు బి. శ్రీకాంత్, అజహరుద్దీన్, జాయింట్ సెక్రటరీ వంశీ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బి.అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

సిరిసిల్లకల్చరల్: టైలరింగ్, డ్రాయింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు ఈనెల 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు డీఈవో జగన్మోహన్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. www.bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

అవసరం మేరకే యూరియా వాడుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న ఎంఏవో ప్రణీత

బోయినపల్లి: రైతులు తమ పంటలకు అవసరం ఉన్న మేరకు మాత్రమే యూరియా వాడాలని ఎంఏవో కే.ప్రణీత సూచించారు. మండలంలోని కోరెం సింగిల్‌విండో గోదాంలో రైతులకు యూరియా, తదితర ఎరువుల వాడకంపై గురువారం అవగాహన కల్పించారు. ఎకరం వరిసాగు చేసేందుకు 46 కేజీల నత్రజని అవసరం అన్నారు. నత్రజనిని యూరియా రూపంలో అందిస్తున్నందున కేవలం రెండు బస్తాల యూరియా అవసరం పడుతుందన్నారు. సింగిల్‌విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, సీఈవో నరెడ్ల బాపురెడ్డి, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సైక్రియాటిస్ట్ ప్రవీణ్

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సైక్రియాటిస్ట్ డా.ప్రవీణ్ మానసిక ఆరోగ్యం గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ల గురించి వివరించారు. పరీక్షల్లో ఎలాంటి ఆందోళన చెందకుండా ఉండేలా సూచనలు, సలహాలిచ్చారు. ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని అక్షయ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 10 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే పోటీల్లో పాల్గొననుంది.

తహసీల్దార్‌కు వినతి

కోనరావుపేట: మండలకేంద్రంలో కొన్నేళ్లుగా సాగులో ఉన్నవారికి పట్టాదారు పాస్‌బుక్‌లు ఇవ్వాలని గ్రామస్తులు, రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్. 316లో 94 ఎకరాలు ఉందని, ఇందులో సుమారు 50 మంది రైతులు గత 50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. అయితే కబ్జాలో ఉన్నవారికి కాకుండా వేరేవారి పేరిట పట్టాలు వస్తున్నాయన్నారు.ఈ విషయమై ఇంతకుముందు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అధికారులు స్పందించి ఇతరుల పేరిట ఉన్న పట్టాలు రద్దుచేసి రైతులకే పట్టాలు ఇప్పించాలని గొట్టె శంకర్, శ్రీనివాస్ తదితరులు కోరారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ, సంక్రాంతి పండుగకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు ముగ్గులు వేశారు. విద్యార్థులు వేసిన ముగ్గులను కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు ధర్మపురి, శ్రావణ్, మనోహర్, కృష్ణప్రసాద్, మహేశ్, శ్రీనివాస్ పర్యవేక్షించారు.

నియామకం

ముస్తాబాద్: జాతీయ బీసీ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముస్తాబాద్‌కు చెందిన శీలం స్వామిచరణ్ నియామకమయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహా హైదరాబాద్‌లో గురువారం స్వామికి నియామకపత్రం అందించారు.

జాతరకు ముస్తాబు

• 14నుంచి రామలింగేశ్వర స్వామి జాతర • మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు • వివిధ జిల్లాలనుంచి తరలిరానున్న భక్తులు



రామలింగేశ్వర స్వామి ఆలయం



ఇల్లంతకుంట: మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా మూడురోజుల పాటు నిర్వహించే రామలింగేశ్వర స్వామివారి జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సంక్రాంతి పండుగ రోజు వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. అదేరోజు రాత్రి ఆలయం వద్ద జంగారెడ్డిపల్లి, అనంతారం, గ్రామాల భక్త బృందంతో కార్యక్రమాలు నిర్వహిస్తారు. 15న కనుమ రోజు మహా చండీయాగం, రుద్రాభిషేకం, పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం ఆలయం చుట్టూ బండ్లు తిప్పుట జరుగుతుంది. కేసన్నపల్లె గ్రామానికి చెందిన ఓ భక్తుడు ఏటా మేకపోతుల బండి ఆలయం చుట్టూ తిప్పుతాడు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 16న ఉదయం రథోత్సవంలో పాల్గొంటారు. జాతరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, సిద్దిపేట జిల్లాలోని పలు మండలాల ప్రజలతో పాటు హైదరాబాద్, షోలాపూర్ నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. ఏదైనా గండం నుంచి కాపాడాలని బండ్ల ప్రదక్షిణ రోజు భక్తులు తలపై గండ దీపం వెలిగించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారు. మొక్కులు చెల్లించి ముడుపులు కడతారు.

ఆలయ ప్రాశస్త్యం..

జంగారెడ్డిపల్లిలో పూర్వం శ్రీరాముడు ఈ ప్రాంతంలో స్నానమాచరించిన అనంతరం మట్టితో శివలింగాన్ని తయారుచేసి పూజలు చేసినట్టు ప్రాచుర్యంలో ఉంది. కాలక్రమేణ శివలింగానికి పూజలు చేస్తున్నారని, ఈ ప్రాంతంలో కాకతీయుల కాలంనాటి రోజుల్లో శివాలయం నిర్మించినట్లు ఈ ప్రాంత ప్రజల నమ్మకం. ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ, కల్యాణ మండపం, ధర్మశాలలు, ఆధునికంగా నిర్మించారు.

పెద్దఎత్తున తరలివస్తారు



శివాలయం వద్దకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. ప్రతి సోమవారం భక్తులు తరలివస్తారు. శ్రావణమాసంలో అన్నపూజలు, శివునికి రుద్రాభిషేకాలు నెలరోజులపాటు జరుగుతాయి. శివరాత్రి రోజు మండలంలోని భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి దీపాలు ముట్టిస్తారు. – లింగమూర్తి ఆలయ అర్చకుడు



కోనరావుపేట: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. పాఠశాలకు ప్రతి రోజూ వందలాది మంది విద్యార్థులు వస్తుంటారు. గేటుకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ ఏర్పాటు చేయాలి.
– రాస రవీందర్‌రెడ్డి, కోనరావుపేట

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
దివ్య, సెస్ ఏఈ, సెల్ నెంబర్. 9440814078

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

అక్రమ పట్టాపై కలెక్టర్‌కు ఫిర్యాదు



విచారణ చేపట్టాలని చందుర్తి సీఐని ఆదేశిస్తున్న కలెక్టర్

చందుర్తి: మండలంలోని సనుగుల శివారులోని 492 సర్వేనంబర్‌లోని రెండున్నర ఎకరాల భూమిని లింగంపల్లికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు రెవెన్యూ అధికారులు పట్టా చేశారని రైతులు నల్ల లస్మయ్య, నల్ల నాగిరెడ్డి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ గురువారం చందుర్తి పర్యటనకు రాగా రైతులు కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. సనుగుల శివారులోని నల్ల లస్మయ్య పేరిట 10 ఎకరాల భూమి ఉండగా.. అందులో నుంచి రెండున్నర ఎకరాలు ఇతరుల పేరిట చేశారన్నారు. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై వెంటనే కేసు నమోదు చేయాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లును ఆదేశించారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోపై ఆగ్రహం

చందుర్తిలో కేజీబీవీ ఆవరణను కలెక్టర్, ప్రభుత్వ విప్‌లు పరిశీలించారు. విద్యాలయం వెనుక భాగంలో ఉన్న కలుపు, పిచ్చిమొక్కలను తొలగించాలని నాలుగు నెలల క్రితం ఆదేశించినా ఎందుకు తొలగించలేదని ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్‌కుమార్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టిట్టర్‌లో పోస్టులు పెట్టుడు కాదని, విధులు సక్రమంగా నిర్వహించాలని మందలించారు. ఇప్పటికైనా పనితీరు మెరుగుపరచుకోవాలని సూచించారు.

స్వయం పాలనా దినోత్సవం



సిరిసిల్లకల్చరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఎడ్యుకేషన్)లో గురువారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు లెక్చరర్లుగా మారి విద్యాబోధన చేశారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు శ్రీనివాసరావు, బుర్ర వెంకటేశం, సామల వివేకానంద, కనకయ్య, చంద్రమౌళి, ఆంజనేయులు, అరుంధతి, విజయ, సురేష్, శశిధర్, రాజశేఖర్, శ్రీనివాస్, రాజయ్య, నవీన్, సరోజ, వెంకటేశ్, సుజిత, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి గీతాంజలి

ముస్తాబాద్: విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చని వైద్యాధికారి గీతాంజలి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పోషకాహారం తీసుకుంటూ పరిశుభ్రత పాటించాలన్నారు. మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. హెచ్ఈవో యాదగిరి, పీహెచ్ఎన్ జ్యోతి, ఏఎన్ఎం రేణుక, ప్రత్యేకాధికారి శ్రీలత, ఉపాధ్యాయులున్నారు.

సర్కారు బడుల్లో సకల వసతులు

తంగళ్లపల్లి: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని నేరెళ్ల ప్రభుత్వ పాఠశాలలో స్టేట్ ఫైనాన్స్ నిధులు రూ.11 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నర్సింగం గౌడ్ మాట్లాడుతూ సర్కారు పాఠశాలల్లో సకల వసతులతో బోధన జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, డైరెక్టర్లు ఎట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుగ్గిళ్ల రాములు, నాయకులు కోల శంకర్, మల్లేశం, బైరినేని రాము, జనార్దన్ రెడ్డి, లక్ష్మణ్, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా– ఈ కేసు ఏసీబీ విచారణలో ఉండగా, మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ నాగరాణి భర్త బీఆర్ఎస్ నాయకుడు పర్శరాములుగౌడ్‌ను అదుపులోకి తీసుకోని స్టేషన్‌కు తరలించారు. కొందరు నాయకులు కేటీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్‌కు వెళ్లగా,వారిఇళ్లలో తనిఖీలు చేశారు.

తంగళ్లపల్లి: సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు విచారణ చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ మండల నాయకులను గురువారం సాయంత్రం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సీనియర్ నాయకులు సురభి నవీన్ రావు, నక్క కొమురయ్య తదితరులు ఉన్నారు. అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

వీర్నపల్లి: రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై ఎల్లయ్య గౌడ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. మద్యంతాగి వాహనం నడిపితే కేసులు నమోదవుతాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **మంత్రిని కలిసిన విద్యార్థి సంఘాల నాయకులు**

ఎల్లారెడ్డిపేట: మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకలు గురువారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిశారు. మండలంలో ఉన్న పలు సమస్యలను నాయకులు మంత్రికి విన్నవించారు. పాఠశాలలు, కళాశాలలకు సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సీనియర్ నాయకులు బుచ్చిలింగ్ సంతోష్‌గౌడ్, విద్యార్థి సంఘాల నాయకులు సందీప్, లింగాల నీలేష్, శ్రీను తదితరులున్నారు.

● **బాధిత కుటుంబాలకు పరామర్శ**

వేములవాడరూరల్: వట్టెంలలోని కొట్టె లక్ష్మీరాజం, దొంతగోని గంగయ్య అనారోగ్యంతో మృతిచెందారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఏఎంసీ చైర్మన్ రాజు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్‌గౌడ్, తదితరులున్నారు.

● **అతివేగంగా ఇసుక ట్రాక్టర్లు**

వేములవాడ: వేములవాడలో ఇసుక ట్రాక్టర్లు ర్యాష్ డ్రైవ్ చేస్తూ జనాల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గురువారం మూలవాగులోంచి ఇసుకను తరలించేందుకు రెవెన్యూ అధికారులు అనుమతివ్వడంతో బైపాస్‌రోడ్డు నుంచి సాయినగర్, విద్యానగర్, సుభాష్‌నగర్, సుబ్రమణ్యంనగర్ ప్రాంతాల నుంచి పట్టణంలోని వివిధ ప్రాంతాలకు ఇసుకను తరలించేందుకు పోటీపడి స్పీడ్‌గా, ర్యాష్‌గా వెళ్లడంతో జనం ఇబ్బందులు పడ్డారు. పోటాపోటీగా ఇసుక ట్రిప్పులు పెంచుకునేందుకు ఇలా ర్యాష్ డ్రైవ్ చేస్తున్నారనీ, ఒక్కో ట్రాక్టర్‌కు పరిమితమైన అనుమతులు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

● **అనారోగ్యంతో యాచకుడి మృతి**

వేములవాడఅర్బన్: పట్టణంలో భిక్షాటన చేస్తున్న యాచకుడు అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ చిలుకలూరిపేటకు చెందిన నాగులు (50) పదేళ్లక్రితం వేములవాడకు వచ్చి భిక్షాటన చేస్తున్నాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా బుధవారం రాత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిద్రపోయాడు. ఉద యం స్థానికులు 108కు సమాచారం అందించగా వారు పరిశీలించి మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు వేములవాడ టౌన్ పోలీసులు తెలిపారు.

● **డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేత**

బోయినపల్లి: ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండలంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని 32 మంది వివరాలు సేకరించినట్లు ఎస్సై దూలం పృథ్వీధర్ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని 32 మందికి జిల్లా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ద్వారా లర్నింగ్ లైసెన్స్‌లు ఇప్పించి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

● **ఆలయానికి తలుపులు అందజేత**

ఇల్లంతకుంట: మండలకేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయానికి దర్వాజలు, తలుపులను అందించారు. రూ.50 వేల విలువైన తలుపులను సుధగోని రాంబాబు వితరణగా అందించినట్లు గురుస్వాములు ఈదుల రవీందర్ రెడ్డి, గోపాలాచారి తెలిపారు.

● **ఒకరి రిమాండ్**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ శివారులోని ప్రభుత్వ భూమిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జిలెటిన్‌స్టిక్స్‌తో పేలుళ్లకు పాల్పడ్డ చిన్నబోనాలకు చెందిన ఒర్సు బంగారయ్యను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. డ్రిల్లింగ్‌మిషన్, బైండింగ్‌వైర్, బ్యాటరీ, పవర్‌సప్లయ్ తీగలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

● **పొలంలోకి దూసుకెళ్లిన కారు**

వీర్నపల్లి: మండలకేంద్రంలో ప్రమాదవశాత్తు కారు పొలంలోకి దూసుకెళ్లింది. ఎస్సై ఎల్లయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బంజేరుకు చెందిన ఓ వ్యక్తి కారును ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనవేణి భరత్ తీసుకున్నాడు. గొల్లపల్లి గ్రామానికి చెందిన పిట్ల రాజుతో కలిసి మద్యం తాగాడు. ఇద్దరు కారును యజమానికి ఇచ్చేందుకు బంజేరుకు వెళ్తుండగా మండలకేంద్రంలో పెద్దవాగుకు సమీపంలోకి చేరుకోగానే అదుపుతప్పి పొలంలోకి దూసుకువెళ్లింది. స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్ష చేశారు. డ్రైవర్ భరత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్లయ్య గౌడ్ పేర్కొన్నారు.

● **పేకాటరాయుళ్ల అరెస్ట్**

వేములవాడఅర్బన్: వేములవాడలోని రెడ్డి సంఘ భవనంలోని గదిని అద్దెకు తీసుకుని పేకాట ఆడుతున్న ఐదుగురిని వేములవాడ టౌన్ ఎస్సై రమేశ్ గురువారం అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.12,200 నగదు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు .

మాఘ అమావాస్య జాతర ఘనంగా నిర్వహించాలి



కోనరావుపేట: మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

కోనరావుపేట: మాఘ అమావాస్య జాతరను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని మామిడిపల్లిలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో మాఘ అమావాస్య జాతరపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 29న జరిగే జాతర వేడుకలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. జాతర ఉత్సవాలకు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు నీడ, తాగునీటి సరఫరా, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో వెంటనే కాంట్రాక్టు రద్దుచేసి నూతనంగా టెండర్లకు పిలవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఆలయ ఈఈ రాంకిషన్‌రావు, డీఈ మహిపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి నరేందర్, డిపో మేనేజర్ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ మల్లారెడ్డి, షేక్ ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్, నందూగౌడ్, మాజీ సర్పంచ్ కొక్కుల భారత, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

వేములవాడఅర్బన్: వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 42 మందికి రూ.42 లక్షల 4వేల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 29 మందికి సీఎం సహాయనిధి చెక్కులు రూ. 11 లక్షల 72 వేల చెక్కులను అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, నాయకులు మధు, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకే ఆరోపణలు



మాట్లాడుతున్న యెల్ల బాల్‌రెడ్డి

ముస్తాబాద్: పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నది దాచుకునేందుకే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ నాయకులు నేడు జైలుకు వెళ్తున్నారన్నారు. బీఆర్ఎస్‌లో బడా నాయకులుగా చలామణి అయి అసైన్డ్ భూములను, ఇసుకను, నీటిని దోచుకున్నారని ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారన్నారు. పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, ఏఎంసీ వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, రాజిరెడ్డి, దీటి నర్సింలు, నరేశ్, ఎల్లాగౌడ్, శ్రీధర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ప్రశాంత్, నవీన్‌గౌడ్, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు



వేములవాడఅర్బన్: పట్టణంలోని కృష్ణవేణి స్కూల్‌లో విద్యార్థులు గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు వేశారు. పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకటకృష్ణ ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో 313 మంది కానిస్టేబుళ్లు

సిరిసిల్లక్రైం: పెద్దూరు శివారులోని 17వ బెటాలియన్‌లో 313 మంది కానిస్టేబుళ్లు గురువారం విధుల్లో చేరినట్లు బెటాలియన్ కమాండెంట్ గంగారాం తెలిపారు. 9 నెలలు శిక్షణ ముగించుకు

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



గంభీరావుపేట: మండలంలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ విజయ, తహసీల్దార్ భూపతి, ఎంపీడీవో రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కపేట రిజర్వాయర్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట: కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్‌ను గురువారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఎల్లారెడ్డిపేట మండలం నుంచి గంభీరావుపేట మండలంలోని ఎగువమానేరుకు వెళ్లే తొమ్మిదో ప్యాకేజీ కెనాల్‌ను పరిశీలించారు. మిడ్ మానేరు నుంచి మల్కపేట రిజర్వాయర్‌కు పంపింగ్ ద్వారా వచ్చే నీటి పైపులు, అనంతరం మల్కపేట రిజర్వాయర్ కట్టపై నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఉన్నారు.

చైనా మాంజా అమ్మితే ఏడేళ్ల జైలు

ఎల్లారెడ్డిపేట: చైనా మంజా అమ్మితే ఏడేళ్ల జైలుశిక్షతోపాటు రూ.లక్ష జరిమానా విధిస్తారని అటవీశాఖ సెక్షన్ అధికారి సక్కారాం హెచ్చరించారు. రాచర్లగొల్లపల్లిలో గురువారం పలు దుకాణాల్లో చైనామాంజా విక్రయాలపై తనిఖీలు చేశారు.